క్లుప్తంగా

జూన్ 2న ఆన్‌లైన్ క్విజ్ పోటీలు

జగద్గిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజీవ్‌గాంధీ యూత్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఓబీసీ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ భరత్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. జూన్ 2వ తేదీన ఉదయం 10 నుంచి సాయంత్రం 6గంటల వరకు జరిగే ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొనాలని కోరారు. పోటీల్లో పాల్గొనాలనుకునే వారు జూన్ 1వ తేదీలోపు ఫోన్ నం.76618 99899కు మిస్డ్ కాల్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు కూడా ఉంటాయని భరత్‌గౌడ్ తెలిపారు.

వైభవంగా ప్రాణప్రతిష్ఠాపన మహోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న పురోహితులు

జగద్గిరిగుట్ట: మగ్దూంనగర్‌లో శ్రీవైష్ణవిదుర్గా శ్రీచక్ర ఉపదేవతల సహిత ప్రాణప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం పుష్పాదివాస, 24న ప్రతిష్ఠ పనాంగ, అగ్నిస్థాపన, కలశ స్థాపన, 25న ప్రతిష్ఠ పనాంగ హోమాలు, అష్టావదానాలు, అష్టవందనములు, 26న అభిషేకం, అలంకారం, కుంకుమార్చన, మంగళహారతి, దంపతుల సమేత కన్యాపూజ, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పల్లకిసేవ ఉంటాయని శ్రీ జయ గురు సద్గురు సేవా సమితి తెలిపింది. ఈ పూజలు ఉడిపి కోష్కి సుబ్రమణ్య మూర్తిరుపిణి శ్రీవిద్యాప్రసన్న తీర్థ స్వాముల వారిచే నిర్వహించనున్నట్లు పేర్కొంది.

ఓటర్ల లిస్టును రివైజ్ చేసి విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు కె.జయరామ్

రంగారెడ్డినగర్: ఓటర్ల లిస్టును రివైజ్ చేసి విడుదల చేయాలని ప్రజలకు పట్టించుకోక పోవడంతో ఓటర్లకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని బీఆర్‌ఎస్ నాయకుడు కె.జయరామ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఎన్నికల అధికారి మంగతాయారు అధ్యక్షతన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బూత్ లెవల్ ఓటర్ లిస్ట్‌పై వివిధ పార్టీల పక్షాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జయరామ్ మాట్లాడుతూ.. గతంలో ఓటర్‌లిస్టును రివైజ్ చేయాలని అధికారులకు విన్నపాలు చేసినా అవి బుట్టదాఖలయ్యాయని అన్నారు. ఒకే బస్తీకి చెందిన ఓటర్లు వివిధ బూత్‌లలో ఓట్లు కలిగి ఉన్నాయని తెలిపారు. దీంతో తమ ఓటు ఎక్కడ ఉందో తికమక పడుతూ సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగినా అధికారుల తప్పులను సరి చేసి ఏ ప్రాంతంలోని ఓటర్లు ఆ ప్రాంతంలోని బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు పాల్గొన్నారు.

లింగ, చిన్న బంధం చెరువులను కాపాడాలి



లింగ చెరువు పరిధిలో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్

సూరారం: సూరారం గ్రామంలోని లింగ చెరువు, చిన్న బంధం చెరువులను కబ్జా చెరనుంచి కాపాడాలని సూరారం మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మాల జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి భీమని జీతయ్య ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. సూరారం సర్వే నం.94లోని 16.36 గుంటల్లో లింగ చెరువు విస్తరించి ఉండగా అక్రమ కబ్జాలతో 11 ఎకరాలకు కుదించుకుపోయిందని తెలిపారు. అయితే సదరు చెరువు స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమంగా అపార్ట్‌మెంట్లను నిర్మిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే విధంగా 9.26 ఎకరాల్లో విస్తరించిన చిన్న బంధం చెరువు 3 ఎకరాలకు కుదించుకుపోయిందని వివరించారు. చెరువులను సర్వే చేయించి పరిరక్షించాలని సంబంధిత అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా స్పందించడం లేదని వాపోయారు. ఈ రెండు చెరువులను సర్వే చేయించి ఆక్రమణలను పర్యులు తీసుకోవాలన్నారు. వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.

రాష్ట్ర వ్యాప్తంగా 18జాబ్ మేళాలు నిర్వహించాం

- మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్
- 97,019 మంది ఇంటర్వ్యూలకు వస్తే.. 30,902 మంది ఎంపికయ్యారని వెల్లడి
- నగరంలో 50వేల మందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు
- కుత్బుల్లాపూర్ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన
- ఇంటర్వ్యూలకు 4725 మంది హాజరు



జాబ్ మేళాకు హాజరైన యువత.. ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులు



మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న మంత్రి మల్లారెడ్డి



ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఆఫర్ లెటర్లు అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

కుత్బుల్లాపూర్: ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన సాఫ్ట్‌వేర్, బీపీవో, ఫార్మా కంపెనీలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని.. దీంతో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుకానున్నాయని కార్మిక మంత్రి మల్లారెడ్డి, ఎక్సైజ్, యువజన సర్వీసుల శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం - యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ఆధ్వర్యంలో సోమవారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్‌లో 'మెగా జాబ్ మేళా' జరిగింది. ఈ మేళాకు యువత నుంచి విశేష స్పందన లభించింది. ఈ 'మెగా జాబ్ మేళా'ను మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.

1458 మంది షార్ట్‌లిస్ట్

◆ జాబ్ మేళాకు 4725 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 269 మందిని వివిధ కంపెనీలు స్పాట్‌లో రిక్రూట్ చేసుకున్నాయి. 1458 మందిని షార్ట్ లిస్ట్ చేశారు. స్పాట్‌లో ఉద్యోగాలు పొందిన వారికి మంత్రులు నియామక పత్రాలు అందజేశారు. ఈ మేళాలో ట్రాన్స్ జెండర్లు సైతం హాజరు కాగా ఇద్దరు ఉద్యోగాలు పొందారు. అదే విధంగా ముగ్గురు దివ్యాంగులు ఉపాధి అవకాశాలు దక్కించుకున్నారు.

◆ ఈ సందర్భంగా మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 18 జాబ్ మేళాలు నిర్వహించామన్నారు. సాఫ్ట్‌వేర్, బీపీవో, ఫార్మా, రిటైల్, రియల్ ఎస్టేట్ రంగాల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామన్నారు. ఈ జాబ్ మేళాలలో 97,019 మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇంటర్వ్యూలు నిర్వహించి 30,902 మందికి నియామక పత్రాలు అందజేశామన్నారు.



జాబ్‌మేళాకు వచ్చిన దివ్యాంగుడిని పలకరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

రూ.10వేల నుంచి రూ.50వేల వేతనాలు

◆ వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందిన వారికి కనిష్టంగా నెలకు రూ.10వేల నుంచి గరిష్టంగా రూ.80 వేల వరకు వేతనాలు అందుతున్నాయని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 50వేల మందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎండీ వేణుగోపాల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలపై ఫిర్యాదు



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న నిజాంపేట్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్

నిజాంపేట్: ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ అన్నారు. సోమవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో భూఆక్రమణలపై జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నం.233/2, 233/15, 191లోని ప్రభుత్వ భూములు ఆక్రమణలు, అందులో జరుగుతున్న నిర్మాణాలపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. రాను అందించాలని కోరారు. ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలు, అభివృద్ధి పనుల్లో అవకతవకలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రధాన కార్యదర్శి భూపాల్‌రెడ్డి, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి సీనియర్ నాయకులు శేషాద్రి, కొఠీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

◆ అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఒత్తిళ్లతో ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పరోక్షంగా సహరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ అధ్యర్యంలో గతంలో సర్వే నం.191లోని ఆక్రమణలపై పోరాటం చేస్తే ప్రభుత్వం స్పందించి సదరు స్థలంలో పోలీస్ స్టేషన్‌కు మంజూరు చేసిన 2వేల గజాల స్థలంలో తక్షణమే పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన విధ్యుత్ సరఫ

తెలంగాణ సంస్కృతి గొప్పది

కూకట్‌పల్లి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. 'తెలంగాణ బహుళ సాంస్కృతిక విశిష్టత'అనే అంశంపై ఉపన్యాస పోటీలో విద్యార్థులు పాల్గొని ఉపన్యసించారు. తెలంగాణ జానపద గీతాలు, దేశభక్తి గీతాలపై నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సమన్వయకర్తలుగా డా. ఎంఏ మాలిక్, డా. వాణి, డా. విజయభాస్కర్‌రెడ్డి వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలుగా డా. సాంబయ్య, రవికుమార్, డా. శ్రీనివాసరావు, డా. వినోద్‌కుమార్ వ్యవహరించారు. ఈ పోటీలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా. అలివేలు మంగమ్మ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి గొప్పదన్నారు.

బీజేపీ నేతలు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

బీఆర్‌ఎస్ నాయకుడు గొలను గోపాల్‌రెడ్డి



నిజాంపేట్: బీజేపీ నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని బీఆర్‌ఎస్ నాయకుడు గొలను గోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, నిజాంపేట్ బీజేపీ నాయకులు 58, 59 జీవోల్లో తమపై తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. ప్రజలు చేసుకుంటున్న దరఖాస్తులకు తమకేమీ సంబంధం ఉందని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారు అర్హులైతే అధికారులు రెగ్యులరైజ్ చేస్తారు. లేకుంటే తిరస్కరిస్తారని అన్నారు. దీనిలో తమ పాత్ర ఏముందని ప్రశ్నించారు. అనవసరంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,ఎమ్మెల్యే వివేకానంద్, మేయర్ భర్తపై లేనిపోని ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఒక వేళ కబ్జాలు చేస్తున్నట్టు ఆధారాలు ఏమైన ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 70 ఎకరాల ప్రభుత్వ భూములు ప్రజా అవసరాల కోసం స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆ భూముల్లో పార్కులు, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, ఈద్గా, ఓపెన్ జిమ్, క్రీడా మైదానాలు,వైకుంఠధామాలు, వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు ఏర్పాటు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టడానికి అని అన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

పాత నేరస్తులను పట్టించిన ఫింగర్ ప్రింట్ స్కానర్

దుండిగల్: ఫింగర్ ప్రింట్ స్కానర్లు దొంగలను పట్టుకోవడంలో కీలకంగా మారుతున్నాయి. దొంగతనాలు జరుగుతున్న ప్రాంతాల నుంచి క్లూస్‌టీమ్‌లు ఫింగర్ ప్రింట్లను సేకరించి ఫింగర్ ప్రింట్ స్కానర్(పాలిలన్)లో నిక్షిప్తం చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ స్కానింగ్ చేసి అదుపులోకి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు పాత నేరస్తులను పట్టుకున్నారు. గండిమైసమ్మ చౌరస్తాలో ఆదివారం రాత్రి పోలీసులు వాహనాల చెకింగ్ చేపట్టారు.

◆ ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న గండిమైసమ్మలోని అయ్యప్ప హాస్టల్‌లో ఉంటున్న ప్రైవేట్ ఉద్యోగి కరణ్‌తేజ (19), దీపోంపల్లిలోని ఇందిరమ్మకాలనీకి చెందిన ప్రైవేట్ ఉద్యోగి మోతీ నాయక్(23)లను ఆపి వారి ఫింగర్ ప్రింట్లను స్కానింగ్ చేశారు. కరణ్‌తేజ గతంలో దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లొచ్చిన విషయం బయటపడింది. దీంతో వారిద్దరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు.

◆ ఈ క్రమంలో గండిమైసమ్మలోని అయ్యప్ప హాస్టల్ వద్ద ఓ బైక్, ఐదు మొబైల్ ఫోన్లను దొంగిలించినట్లు పోలీసుల విచారణలో అంగీకరించారు. దీంతో నిందితులు ఉంటున్న హాస్టల్ గది నుంచి పోలీసులు సొత్తును రికవరీ చేశారు. కరణ్‌తేజ గతంలో చోరీ విషయంలో జైలుకు వెళ్లొచ్చినట్టు సూరారం. నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు సోమవారం రిమాండ్‌కు తరలించారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు



గండిమైసమ్మ చౌరస్తాలో ఓ వ్యక్తి ఫింగర్ ప్రింట్‌ను స్కాన్ చేస్తున్న పోలీసులు

నవ వధువు ఆత్మహత్య

కుత్బుల్లాపూర్: నవ వధువు ఆత్మహత్య చేసుకున్న ఘటనలో వేధింపులకు పాల్పడిన భర్తను పేట్‌బషీరాబాద్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. బాపునగర్‌కు చెందిన నిషిత, డబీల్‌పూర్ గ్రామానికి చెందిన సంతోష్‌రెడ్డి (27)లకు కొత్తగా వివాహమైంది. అయితే కట్నం కింద ఇవ్వాల్సిన ప్లాట్ విషయంలో భార్యను వేధించడంతో పాటు అక్రమ సంబంధాలు అంటగట్టడంతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 498ఎ సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు సంతోష్‌రెడ్డిని మేడ్చల్ కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని పోలీసులు తెలిపారు.

విత్తన కంపెనీల్లో సోదాలు



ఓ సీడ్స్ కంపెనీ గోదాంలో తనిఖీలు చేపడుతున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

కుత్బుల్లాపూర్: తెలంగాణ రాష్ట్ర సీడ్స్ టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం పేట్‌బషీరాబాద్, కొంపల్లి, మేడ్చల్ పరిధిలో ఉన్న పలు విత్తన కంపెనీల్లో సోదాలు నిర్వహించారు. నాణ్యతలేని విత్తనాలను రైతులకు అంటగడుతూ వారిని మోసం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఏడీఏ కె.సుధాకర్ బాబు, మేడ్చల్ ఎస్‌ఓటీ సీఐ జేమ్స్‌బాబు, సీడ్ సర్టిఫికేషన్ అధికారి మహేష్‌బాబు, కుత్బుల్లాపూర్ అగ్రికల్చర్ అధికారి సోహెల్ రమేష్, సిటీ అగ్రికల్చర్ ఆఫీసర్ రవికుమార్‌లతో కూడిన బృందం సభ్యులు నూజివీడు సీడ్స్, డబ్ ఆగ్రో సీడ్స్, కొంపల్లిలోని నవతా ట్రాన్స్‌పోర్ట్, దేవర మాంజాలలోని మహికో గోదాం, యునివెజ్ సీడ్స్, షేక్‌వెండ్ అండ్ సీడ్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టి విత్తనాలు స్టాక్ రికార్డులను పరిశీలించారు.

మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

సీడీఈడబ్ల్యూ సెంటర్ ప్రారంభోత్సవంలో బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు



సీడీఈడబ్ల్యూ సెంటర్ ప్రారంభించిన అనంతరం డీసీపీ శ్రీనివాసరావుతో పోలీస్ సిబ్బంది

జీడిమెట్ల: తెలంగాణ ప్రభుత్వం మహిళల రక్షణ, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని బాలానగర్ డీసీపీ టి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జీడిమెట్ల పీఎస్ పక్కన కొత్తగా ఏర్పాటు చేసిన సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ సొసైటీ (సీడీఈడబ్ల్యూ) భరోసా సెంటర్‌ను ఆయన ఏసీపీ గంగారాంతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలానగర్, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల, దుండిగల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన ఫ్యామిలీ కేసులను తొందరగా పరిష్కరించేందుకు ఇక్కడ ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించే కేసులను తొందరగా పరిష్కరిస్తారని తెలిపారు. కౌన్సిలింగ్ నిర్వాహకురాలు సంతోషి మాట్లాడుతూ.. సమ్మతంతో కౌన్సిలింగ్ సెంటర్‌కు వచ్చే సమస్య ఇచ్చితంగా పరిష్కారమవుతుందన్నారు. ముందుగా వచ్చిన కేసులు సమస్య ఎంతో అడిగి తెలుసుకుని సమస్యను గుర్తించి రెండు లేదా మూడు కౌన్సిలింగ్‌లు నిర్వహించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు ఎం.పవన్, క్రాంతికుమార్, రామకృష్ణ, భాస్కర్, కౌన్సిలర్లు, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కేజీబీవీ, యూఆర్‌ఎస్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నిజాంపేట్: కేజీబీవీ, యూఆర్‌ఎస్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల, సిబ్బంది సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయసింహారెడ్డి, రమేష్‌కుమార్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అనాథ, వెనకబడిన బాలికలకు విద్యను అందించడం కోసం 2013లో ఏర్పాటు చేయబడిన కస్తూర్బా బాలిక విద్యాలయాల్లో, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది సేవలను రెగ్యులరైజ్ చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కేజీబీవీ, యూఆర్‌ఎస్ ఉద్యోగులందరికీ జీతాలు ఇవ్వాలన్నారు. ఎస్ఓను ప్రిన్సిపాల్‌గా, పీజీసీఆర్‌టీలను జేఎల్స్‌గా, సీఆర్‌టీలను స్కూల్ అసిస్టెంట్స్‌గా, పీఈటీలను పీడీలుగా గుర్తించి ఆ పోస్ట్ యొక్క బేసిక్ పేను ఇవ్వాలన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో జూన్ 6వ తేదీన హైదరాబాద్‌లో మహాధర్నా చేపట్టి ప్రభుత్వ తీరును ఎండగడతామని హెచ్చరించారు.

పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగింత

భాగ్యనగర్‌కాలనీ: కూకట్‌పల్లి సుమిత్రానగర్‌కు చెందిన నిమ్మరాజ్ శేషకుమార్ ఈనెల 20న ఆటోలో ప్రయాణిస్తూ తన బ్యాగ్‌ని పోగొట్టుకున్నాడు. ఆ బ్యాగులో రూ.4లక్షల విలువ చేసే రుద్రాక్షలు, రూ.20 వేల నగదు ఉన్నట్లు ఆదివారం కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కూకట్‌పల్లి ఇన్స్‌పెక్టర్ సురేందర్‌గౌడ్ ఆదేశాల మేరకు కానిస్టేబుళ్లు కబీర్, శ్రీకాంత్ సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా బ్యాగ్ దొరికిన వ్యక్తిని గుర్తించారు. అతడి వద్ద నుంచి స్వాధీనం చేసుకుని బ్యాగ్‌ను పోగొట్టుకున్న శేషకుమార్‌కి తిరిగి అప్పగించారు.

ఉద్యోగాలు ఇవ్వకుండా జాబ్ మేళాల పేరిట మళ్లీ మోసం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్
- ఇంటికో ఉద్యోగం ఇస్తామని మోసం చేసింది బీఆర్‌ఎస్సే..
- ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీదే విజయం



'కుత్బుల్లాపూర్ గోస - శ్రీశైలం అన్న భరోసా'కరపత్రాన్ని అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: ఇంటికో ఉద్యోగం ఇస్తామని యువతను మోసం చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఈసారి ఇంటికి సాగనంపాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం ఆయన సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో 'కుత్బుల్లాపూర్ గోస - శ్రీశైలం అన్న భరోసా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప, 60 గజాలు, మైత్రినగర్, తెలుగుతల్లినగర్ ప్రాంతాల్లో పాదయాత్ర చేసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించడంతో డ్రైనేజీ ధ్వంసమైంది.. తవ్విన సీసీరోడ్డును పునర్నిర్మించలేదని.. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు రాజీవ్ గృహకల్ప ఆటోస్టాండ్ వద్ద బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

◆ ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోందన్నారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా, జాబ్ మేళాల పేరిట మళ్లీ మోసం చేయడానికి ఎమ్మెల్యే వివేకానంద సన్నద్ధం అయ్యారని విమర్శించారు. ముచ్చటగా మూడోసారి ప్రజలను వంచించడానికి సిద్ధమైన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేకు ప్రజలే ఈసారి బుద్ధి చెప్పాలని కోరారు. కుత్బుల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ పని ఖతమైందన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

◆ ఈ కార్యక్రమంలో బీజేపీ సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కంది శ్రీరాములు, సీనియర్ నాయకులు ఎం.ఎస్ వాసు, బావిగడ్డ రవి, బస్తీ నాయకులు దత్తి, నాగేశ్వర్, దాసర్ల శ్రీను, శ్రీనివాస్‌యాదవ్, శ్రీరామ్‌యాదవ్, ఉష, డివిజన్ సీనియర్ నాయకులు దారం సాయికుమార్, హనుమాన్ కదవా, అంగిరి మల్లేష్, గుబ్బల లక్ష్మీనారాయణ, దేవర రమేష్, విజేందర్‌రెడ్డి, కమ్మరి శంకర్, మల్లేష్ గౌడ్, క్రాంతి యాదవ్, రమణ, సంపత్, బీజేపీ యువ నాయకులు సాయిరాం రెడ్డి, జాల నందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఓ మహిళను ఆప్యాయంగా పలకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్